పునరుత్పత్తి - లైంగిక ప్రత్యుత్పత్తి

1. పుష్పాల్లో ప్రత్యుత్పత్తి భాగాలు ?

జ. కేసరావళి, అండకోశం

2. దోస, మందార, ఉమ్మెత పువ్వులు ఏ విధమైన పుష్పాలు?

జ. ద్విలింగ పుష్పాలు

3. పరాగ కోశం నుంచి పరాగరేణువులు కీలాగ్రాన్ని చేరడాన్ని ఏమంటారు?

జ. పరాగసంపర్కం

4. ఏకలింగ పుష్పాలకు ఉదాహరణ?

జ. తాటిచెట్లు, బొప్పాయి, కొబ్బరిచెట్లు

5. స్వపరాగ సంపర్కంలో పరాగ సంపర్కం ఎలా జరుగుతుంది?

జ. పుష్పంలోని పరాగరేణువులు అదే పుష్పంలోని కీలాగ్రాన్ని చేరడం ద్వారా

6. పొగాకు, బఠాణి మొక్కల్లో జరిగే పరాగసంపర్కం?

జ. స్వపరాగ సంపర్కం

7. పుష్పంలోని పరాగ రేణువులు అదే మొక్క మీది వేరొక పుష్పంలోని కీలాగ్రం చేరగా జరిగే సంపర్కం?

జ. పరపరాగ సంపర్కం

8. టొమాటో, బెండ మొక్కల్లో జరిగే సంపర్కం?

జ. పరపరాగ సంపర్కం

9. ఏకలింగ పుష్పాల్లో విత్తనాలు ఉత్పత్తిచేయడానికి జరిగే సంపర్కం?

జ. పరపరాగ సంపర్కం

10. కీటకాలకు తేనెను అందించే పుష్పాలు?

జ. పిటూనియా

11. కీటకాలకు పుప్పొడిని ఆహారంగా ఇచ్చే పుష్పాలు?

జ. గులాబిపువ్వు

12. ఫలదీకరణం అంటే?

జ. పురుషకేంద్రకం, స్త్రీబీజ కేంద్రకాల కలయిక

13. వేటి వల్ల పరాగ సంపర్కం జరిగే పుష్పాల్లో ఎక్కువ పుప్పొడి తయారవుతుంది?

జ. గాలి ద్వారా

14. తల్లి దండ్రులిద్దరి జన్యుపదార్థం మరోసారి కలిసి నూతన పిల్లతరం జీవిని ఏర్పరచడం?

జ. లైంగికోత్పత్తి

15. రెండు జనకుల ఉత్పత్తి కణాల్లో ఉండే క్రోమోజోముల సంఖ్య సగానికి ఎప్పుడు తగుతుంది?

జ. క్షయకరణ విభజన వల్ల లైంగిక ప్రత్యుత్పత్తిలో

16. పుష్ప వలయంలో ఆకుపచ్చని భాగాలు?

జ. రక్షక పత్రాలు

17. పుష్పంలోపల ఉండే నాలుగో వలయం ?

జ. అండకోశం

18. పుష్పంలో పరాగ రేణువులను గ్రహించేది/స్వీకరించేది?

జ. కీలాగ్రం

19. పుప్పొడి రేణువుల అధ్యయనాన్ని ఏమంటారు?

జ. సిద్ధ బీజశాస్త్రం

20. పుష్పంలో అనువశ్యక భాగాలు?

జ. రక్షక పత్రావళి, ఆకర్షణపత్రావళి

21. పుష్పంలో ఆవశ్యక భాగాలు?

జ. కేసరావళి, అండకోశం

22. పుప్పొడి రేణువులకు మరో పేరు?

జ. సూక్ష్మసిద్ధ బీజాలు

23. అండాశయంలో ఉబ్బిన భాగం నుంచి అండాలు పెరిగే భాగం?

జ. అండన్యాస స్థానం

24. అండం కింది భాగంలో రెండు కవచాలు ప్రారంభమయ్యే స్థలాన్ని ఏమంటారు?

జ. ఛాలజ

25. ఫలదీకరణ సమయంలో పూర్తిగా ఏర్పడిన పిండకోశంలో అమర్చిన కణాల సంఖ్య?

జ. 7 కణాలు ఓ స్త్రీ బీజకణం, రెండు సినర్జిడ్‌లు, మూడు ప్రతిపాదకణాలు, ఓ కేంద్రకం

26. పిండకోశంలోని అన్ని కణాల స్థితి ఏకస్థితిక అయితే కేంద్రకకణం స్థితి?

జ. ద్వయక స్థితి

27. సంయుక్త బీజకం (2n) ఎలా ఏర్పడుతుంది?

జ. ఓ పురుషకేంద్రకం, ఓ స్త్రీబీజకణం కలవడం ద్వారా

28. పిండకోశం ఫలదీకరణం చెందే సమయంలో ద్వయక స్థితిలో ఉండే భాగం?

జ. ద్వితీయ కేంద్రకం

29. ఫలదీకరణం అయిన తర్వాత మొదటిసారిగా ఉండే ద్వయస్థితిక భాగం?

జ. సంయుక్త బీజం

30. పురుష సంయోగ బీజం వేటిలో సంయోగం చెంది ఆంకురచ్ఛదకేంద్రకం ఏర్పడుతుంది?

జ. ద్వితీయ కేంద్రకం

31. ఫలదీకరణం అయిన తర్వాతా ఉపయోగపడే పుష్పభాగాలు?

జ. అండం

32. బాగా ఏర్పడిన పిండంలో వేరు భాగాన్ని సూచించేది?

జ. ప్రథమ మూలం

33. పిండకోశంలో పరాగ నాళం స్త్రీబీజకణం దగ్గరకు కదిలేట్లు సహాయపడేవి?

జ. సినర్జిడ్ కణాలు

31. అంకురచ్ఛదం ఏర్పడే విధానం?

జ. రెండో పురుష సంయోగ బీజం, ద్వితీయ కేంద్రంతో సంయోగం చెందడం

35. పిల్లల్లో జన్యువైవిధ్యం ఉండడానికి ఆచరించే ప్రత్యుత్పత్తి?

జ. లైంగిక ప్రత్యుత్పత్తి

మొక్కల్లో లైంగిక ప్రత్యుత్పత్తి

36. తడిగా ఉన్న బ్రెడ్‌మీద పెరిగే మొక్కలు?

జ. బ్రెడ్‌మాల్డ్

37. సిద్ధబీజాలను ఉత్పత్తి చేసే మొక్కలను ఏమంటారు?

జ. సిద్ధబీజదం

38. బీజకణాలను ఉత్పత్తి చేసే మొక్క?

జ. సంయోగ బీజదం

39. మొక్క జీవిత చరిత్రలో సిద్ధబీజాల ఉత్పత్తి దశ?

జ. అలైంగిక దశ

40. ఏకాంతర తరం జరిపే మొక్కకు ఉదాహరణ?

జ. మాస్‌మొక్క

41. మాస్‌మొక్కలో సిద్ధబీజదశ భాగం?

జ. గుళిక

42. మాస్‌మొక్క లైంగిక ప్రత్యుత్పత్తిలో ఓ?

జ. సంయోగ బీజదం

43. ఫెర్న్ మొక్క అలైంగిక ప్రత్యుత్పత్తిలో ?

జ. సిద్ధబీజదం

44. ఫెర్న్‌మొక్క కాండం భూమిలో ఉన్న భాగం?

జ. రైజోమ్ (లేక) కొమ్ము

45. ఫెర్న్‌మొక్క కాండంపై ఆకులను ఏమంటారు?

జ. ఫ్రాండ్స్

46. సిద్ధబీజాశయ పత్రాలు?

జ. ఫెర్న్‌మొక్కలోని స్పోరులుండే ఫ్రాండ్స్

47. ఫెర్న్‌మొక్క సంయోగబీజదంను ఏమంటారు?

జ. ప్రథమాంకురం

48. సంయోగ బీజదం, స్థిర బీజదం ఏకాంతరంగా జరుపుకునే మొక్క?

జ. మాస్‌మొక్క

49. ఫెర్న్‌మొక్కలో ఏకాంతరతరం ఏవిధంగా జరుగుతుంది?

జ. సిద్ధబీజదం, సంయోగ బీజదం

50. ఈస్ట్‌ల్లో జరిగే అలైంగిక ఉత్పత్తి రకం?

జ. కోరకీ భవనం

51. యూగ్లినా బ్యాక్టీరియాలో జరిగే అలైంగికోత్పత్తి ?

జ. ద్విదావిచ్ఛిత్తి

52. శిలీంధ్రాల్లో సిద్ధబీజాలు ఏర్పడే పద్ధతిని ఏమంటారు?

జ. స్పారులేషన్

53. అంకురచ్ఛద రహిత విత్తనాలు?

జ. చిక్కుడు, శనగ, బఠాణి

54. అంకురచ్ఛద సహిత విత్తనాలు?

జ. మొక్కజొన్న, ఆముదం, వరి

55. పురుష కేంద్రకం, ద్వితీయ కేంద్రకం కలిపి ఏర్పడేది?

జ. అంకురచ్ఛదం

శాఖీయ వ్యాప్తి

56. మొక్కల్లో వేళ్లు, కాండం, ఆకులు వంటి శాఖీయ భాగాల నుంచి కొత్త మొక్కలు ఏర్పడమే?

జ. శాఖీయవ్యాప్తి

57. భూగర్భస్థ కాండంగా మార్పు చెందినవి?

జ. బంగాళాదుంప, ఉల్లి, అల్లం, పసుపు

58. వేళ్ల ద్వారా శాఖీయవ్యాప్తి జరిగి ఏర్పరిచే మొక్కలు?

జ. కరివేప

59. అరటిలో శాఖీయ ప్రత్యుత్పత్తి జరిగే విధానం?

జ. దుంపకాండం

60. అరటి మొక్క పిలకలను ఏమంటారు?

జ. సోర్ట్ సక్కర్స్

61. కాండం ద్వారా శాఖీయోత్పత్తి చెందే మొక్కలు?

జ. గడ్డి మొక్కలు

62. మొక్కలు వృద్ధి చెందడానికి అతి సరళమైన పద్ధతి?

జ. శాఖీయవ్యాప్తి

63. శాఖీయవ్యాప్తి వల్ల ఏర్పడిన మొక్కల్లో ఉండే లక్షణాలు?

జ. తల్లి లక్షణాలు

64. అల్లంలోని ఏ భాగం నుంచి కొత్తమొక్క ఏర్పడుతుంది?

జ. మొగ్గల ద్వారా

65. గులాబి, మల్లి మొక్కలను ఏ పద్ధతిద్వారా శాఖీయవ్యాప్తి చేస్తారు?

జ. అంటుతొక్కడం

66. అలంకరణకు పెంచే మొక్కలను ఏ పద్ధతి ద్వారా సృష్టిస్తారు?

జ. శాఖీయ వ్యాప్తి

67. మేలిరకం జామ మొక్కలను ఉత్పత్తి చేయడానికి అవలబించే పద్ధతి?

జ. అంటుకట్టుట

68. అంటుకట్టటంలో మంచి లక్షణాలున్న కొమ్మని ఏమంటారు?

జ. సయాన్ (చేధనం)

69. పుష్పించే మొక్కల వ్యాప్తికి సహకరించే పద్ధతి?

జ. శాఖీయవ్యాప్తి

70. రణపాల మొక్క ఆకులో అంచుల ద్వారా మొగ్గలు లేదా కోరకాలను ఏర్పరచడాన్ని ఏమంటారు?

జ. పత్రోపరిస్థిత కోరకాలు

71. వేరుమీద ఉండే మొగ్గలనుంచి కొత్త చిన్న మొక్కలును ఏర్పరిచే మొక్కలు?

జ. కరివేపాకు, వేపమొక్క

72. ఆలుగడ్డల ఉత్పత్తిలో వ్యవసాయంలో సాధారణంగా ఉపయోగించే శాఖీయవ్యాప్తి?

జ. బంగాళదుంప కన్నులు తొలగించి నేలలో పాతడం

73. కాండ చేధనాల నుంచి త్వరగా వేళ్లు అభివృద్ధి చేయడానికి కలపాల్సిన పదార్థం?

జ. ఆక్సిన్

74. (IBA) ఇండోల్ బ్యుటైరిక్ ఆమ్లం, (IAA) ఇండో-3-ఎసిటిక్ ఆమ్లం, నాఫ్థలీన్ ఎసిటికామ్లాలు(NAA) వేటికి ఉపయోగిస్తారు?

జ. మొక్కలు త్వరిత వ్యాప్తికి

75. ఆపిల్ మొక్కల్లో శాఖీయవ్యాప్తికి ఉపయోగించే పద్ధతి

జ. అంటుకట్టడం

76. మొక్కల్లో కావాల్సిన లక్షణాలు గల మొక్క సయాన్, తక్కువ రకం లక్షణాలుగల మొక్క స్టాక్‌గా ఏ పద్ధతిలో తీసుకుంటారు?

జ. అంటుకట్టు పద్ధతి

77. ప్రత్యేకమైన పిలకమొక్కలు ఏర్పడ్డాక శాఖీయోత్పత్తి జరిపే మొక్క?

జ. చేమంతి మొక్క

78. మొక్క కణాలను కృత్రిమ యానకంలో పెంచవచ్చని గమనించిన వారు?

జ. హేబర్‌లాండ్ (1902లో)

79. మొక్క కణాలు నుంచి పూర్తి మొక్కలుగా రాగల శక్తిని ఏమంటారు?

జ. టోటిపొటెన్సీ

80. మొక్కనుంచి కణాలను వేరు చేసి దానిని పోషక యానకంపై వర్ధనం చేసే కణాలను ఏమంటారు?

జ. ఎక్స్‌ప్లాంట్

81. పరాగరేణువు కణజాల వర్ధనం ద్వారా వృద్ధి చేసిన ఏకస్థితిక మొక్కలను ఉత్పత్తి చేసింది?

జ. షిప్రగుహ, సతీష్ మహేశ్వరి